ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# వైభవంగా స్వామివారి ఏకాంతోత్సవాలు

## ఆకట్టుకున్న శివానీ బృందం కూచిపూడి నృత్యం



**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురిలో గత 13 రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మి నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు సోమవారం రాత్రి శ్రీ ఉగ్ర నృసింహ స్వామివారి ఏకాంతోత్సవం వందలాది మంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర(కొత్త) నృసింహుని ఆలయంలోని మూల విరాట్టులను పూలతో అలంకరించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు ఏకాంతోత్సవ పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకాంతోత్సవం సందర్భంగా స్వామివారి సేవా పల్లకీ ముందు సామ శివాని బృందం గంటపాటు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కు రవీందర్, ఈవో సంకటాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంథనిలో కోతులు బాబోయ్... కోతులు

## గుంపులు గుంపులుగా వానరాల సంచారం
## భయంతో బెంబేలెత్తుతున్న ప్రజలు
## పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/మంథని :** ఎవరైనా ఏదైనా అల్లరి చేస్తే కోతి చేస్తలు చేస్తున్నావని అంటుంటాం.. అయితే ఈనాడు మాత్రం వామ్మో కోతులు అనే పరిస్థితులు ఏర్పడ్డాయి. కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇండ్లపై దాడులు చేస్తూ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. మంథనికి అటవీ ప్రాంతం సమీపంలో ఉండటం, అనేక గ్రామాలు అటవీ సరిహద్దుల్లో ఉండటంతో కోతులు గ్రామాలపై పడుతున్నాయి, గుంపులు గుంపులుగా తిరుగుతూ భయానక వాతావరణం సృష్టిస్తున్నాయి,ఇక గ్రామాల్లోనైతే ఇంటి పైకప్పులపై తిరుగుతూ పెంకలు తీస్తూ నానా హంగామా చేస్తున్నాయి. గత కొన్నేళ్ల క్రితం పాలకులు కోతుల బెడదను తప్పించాలని అనేక ప్రయత్నాలు చేసినా ఫలితాలు ఇవ్వ లేదు. బోనులు ఏర్పాటు చేయడం, కొండెంగలను తీసుకు రావడం లాంటి ఏర్పాట్లు చేశారు. మంథని మున్సిపల్ పరిధిలో అప్పటి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్ట శైలజ రెండు కొండెంగలను తీసుకువచ్చి కోతులను తరిమి కొట్టేలా చర్యలు తీసుకున్నారు. అలాగే గత ఏడాది క్రితం సైతం కోతులను పట్టే ప్రత్యేక నిపుణులతో బోన్‌ల సహాయంతో కోతులను పట్టి అటవీ ప్రాంతంలో వదిలివేశారు. కానీ మళ్లీ వానర సైన్యం ఎక్కువగా రావడం, అడవుల నుంచి నేరుగా గ్రామాలకు చేరడంతో పాలకుల ప్రయత్నాలు ఫలించలేక పోయాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఒంటరిగా బయటకు వెళ్లాలంటే జంకే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవలి కాలంలో మంథనితో పాటు మండలంలోని కొన్ని గ్రామాల్లో ఏకంగా ప్రజలపై దాడులకు సైతం పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఎవరైనా ఒంటరిగా ఏమైన వస్తువులు, తినుబండారాలు తీసుకెళ్తుంటే వారిపై దాడి చేసి గాయపర్చడం, ఆ వస్తువులను, తినుబండారాలను లాక్కొని వెళ్లడం పరిపాటిగా మారింది. కొన్ని ప్రాంతాల్లో చిన్నపిల్లలను పాఠశాలకు ఒంటరిగా పంపించాలంటేనే భయపడుతున్నారు. అంతేకాకుండా ఇండ్లలోకి దూరి ఆహర పదార్థాలను కూడా ధ్వంసం చేస్తున్నాయి. కోతులు అంటేనే ప్రజలు జంకి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. కోతులను తరిమి కొట్టాలనే కొంతమంది అనేక ప్రయత్నాలు చేస్తున్నా వారి ప్రయత్నాలు ఫలించడం లేదు. వాటిని బెదిరిస్తే మూకుమ్మడిగా దాడి చేసేందుకు ప్రయత్నించడంతో ప్రజలు సైతం వాటిని ఏమీ అనలేక పోతున్నారు. పట్టణాలు, పల్లెల్లో రోజురోజుకు కోతుల సంచారం పెరిగిపోతున్నా ఇటు అటవీశాఖ, పంచాయతీ, మున్సిపాలిటీ అధికారులు, అటు పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారుల కోతుల బెడద నుంచి తమను కాపాడాలని పట్టణ, పల్లె ప్రజలు కోరుతున్నారు.

## పోలింగ్ విధులు, ఇవిఎం యంత్రాలపై అవగాహన


మెయిన్‌లో...

## నిబంధనలు కచ్చితంగా పాటించాలి


మెయిన్‌లో...

# ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి



## మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్

**ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం :** లోక్ సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు నిర్వహించే ర్యాలీలకు, సమావేశాలకు, మైక్ అనుమతులకు సువిధ ఆప్‌లో నమోదు చేసుకోవడం తప్పనిసరి అని మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో కోడ్ ఆఫ్ కండక్ట్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులు ఇతర పార్టీ నాయకులను గానీ, పార్టీలను గానీ, మతం, కులం గురించి కానీ రెచ్చగొట్టే వాఖ్యలు చేయరాదని, గొడవలకు దారి తీసే విధంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఎలక్షన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిర్ణయించిన గడువు లోపే ప్రచారాన్ని, సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలని, ఓటరు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకొనుటకు అవకాశం కల్పించాలని, ఓటరును ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు లోను చేయకూడదని సూచించారు. పోలింగ్ బూత్ లోకి ఎవరికి అనుమతి ఉండదని, పార్టీ వారు గానీ మరేయితర వ్యక్తుల ప్రవేశానికి వీలు లేదని, రాజకీయ పార్టీ గుర్తులకు సంబంధించిన కండువాలు చిహ్నాలు కనిపించే విధంగా వేసుకోరాదని, వేసుకుని బూతులలోకి ప్రవేశిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ జరిగే రోజు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని, పోలింగ్ బూత్ నుంచి 200 మీటర్ల దూరంలో మాత్రమే ఉండాలని, పోలింగ్ జరుగు 48 గంటల లోపు నాన్ లోకల్ వ్యక్తులు ఇక్కడకి వచ్చి షెల్టర్ తీసుకోవడం కానీ, ప్రచారం చేయడం గానీ చేసిన వారిపై కూడా చట్ట రీత్యా చర్య తీసుకుంటామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో వుండగా ఆధారం లేని, అనుమతి లేని రూ. 50 వేలకు నగదు మించి తరలిస్తే అట్టి నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఎసిపి ప్రకాష్, పట్టణ సిఐ బన్సీలాల్, రూరల్ సిఐ అశోక్, లక్షెట్టిపేట్ సిఐ నరేందర్, పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఒకరి మృతి



ప్రజాపక్షం/ దండేపల్లి : దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామం వద్ద కారు ఢీకొన్న ఘటనలో మాకులపేట గ్రామానికి చెందిన కొత్తపల్లి రాజేశం (58) అక్కడికక్కడే మృతి చెందినట్లు దండేపల్లి ఎస్ఐ స్వరూప్ రాజ్ తెలిపారు. ఎస్ఐ, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాజేశం ఉదయం తాళ్ళపేట నుండి పాలు తీసుకువచ్చేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జన్నారం వైపు నుండి వస్తున్న కారు నాగసముద్రం వద్ద రాజేశంను అతి వేగంతో ఢీకొట్టగా తీవ్రగాయాలైన రాజేశం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య సుమతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన అరిగెల



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : నవోదయ ఫలితాల్లో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థిని ఎంపిక పట్ల జెడ్‌టిసి సభ్యుడు నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక హోలీ ట్రినిటి హై స్కూల్ కు చెందిన విద్యార్థిని జాదవ్ రిషిక ఆరవ తరగతి నవోదయకు ఎంపికైన సందర్భంగా విద్యార్థిని హోలీ ట్రినిటి హై స్కూల్ చైర్మన్ అరిగెల నాగేశ్వర్ రావు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని వచ్చే ఏడాది మరికొందరు ఎంపికయ్యే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోలీ ట్రినిటి ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర కుమార్. కోమల్ రాజ్పుత్. పిడుగు మహేష్, ముషీర్. తదితరులు పాల్గొన్నారు.

## శ్రేష్ట కిడ్స్ పాఠశాల విద్యార్థులుకు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు

ప్రజాపక్షం/మంథని : మంథని పట్టణంలోని శ్రేష్ట కిడ్స్ పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ ఎగ్జామ్‌లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించినట్లు ఆ పాఠశాల కరెస్పాండెంట్ సిరిపురం క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ బిందు తెలిపారు. ట్రస్మ ఈ అబ్యాస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ ఎగ్జామ్‌లో పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న వేముల అబిగ్న గౌడ్ అత్యంత ప్రతిభ కనబర్చి మొదటి ర్యాంకు సాధించినట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయిలో శ్రేష్ట కిడ్స్ పాఠశాలకు ట్రస్మ ఒలంపియాడ్ బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందించినట్లు తెలిపారు. కాగా హైదరాబాద్‌లోని బారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థి అభిగ్న గౌడ్‌తో పాటు స్కూల్ యాజమాన్యాన్ని సన్మానించి బహుమతులు అందజేశారు. రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడంలో విద్యార్థికి తోడ్పాటు నందించిన తల్లిదండ్రులకు పాఠశాల కరెస్పాండెంట్ క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ బిందు కృతజ్ఞతలు తెలిపారు.



## బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని పర్స నంబాల గ్రామంలో బాల్య వివాహము నిశ్చయించినట్లు ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలిసి ఆ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు, కుల పెద్దలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాల్య వివాహాలు చేయటం వల్ల చట్టపరమైన, ఆరోగ్యపరమైన ఎదురయ్యే ఇబ్బందులను వివరించి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేసేవిధంగా బాల్య వివాహాన్ని లిఖితపూర్వకంగా వాయిదా వేయించినట్లు తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని గ్రామస్థాయిలోని బాలల సంరక్షణ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా, ఈఆర్ఎస్ఎస్ 112 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష భవన్ సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రవళి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



ప్రజాపక్షం/బైంసా : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అభ్యర్థి ఎంపీ ఆత్రం సుగుణ గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహిళలు రైతులీ ఓ బీసీలు,ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు కృషి చేయాలని పార్లమెంట్ అభ్యర్థిని ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ సోషల్ మీడియా అప్క గజేందర్ యాదవ్ అన్నారు.ముధోల్ నియోజకవర్గం,వివిధ గ్రామాలు మండలంలో పలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణమ్మకు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆరు గ్యారంటీ పతకాలు గడపగడపకు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.భారీ మెజార్టీ లక్ష్యంగా ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ డివిజన్ పిఒ, ఎపిఒలకు ఎన్నికల శిక్షణ



ప్రజాపక్షం/ఖానాపూర్ : హౌస్ ఆఫ్ పార్లమెంట్ 2024 ఎన్నికలకు సంబంధించి ఖానాపూర్ డివిజన్ పిఓ, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో 358 మంది పాల్గొన్నారని, అనుభవ పూర్వక అభ్యసనాన్ని ప్రత్యక్షంగా పాల్గొని మాక్ పోలింగ్ ను నిర్వహించారు. శిక్షణలో భాగంగా నిర్వహించబడిన ఆన్లైన్ పరీక్షలో అందరూ పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డీవో జీవాకర్ రెడ్డి సందర్శించి వారిని ఉద్దేశించి వారు మాట్లాడారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ మధుసూదన్, ఎస్ ఓ లింబాద్రి,మండల తాసిల్దార్ లు శివరాజ్, లక్ష్మ ణ్, రెవెన్యూ సిబ్బంది మాస్టర్ ట్రేనీలు రమాదేవి, పరమేశ్వర్, రమేష్, లక్ష్మ ణ్, వినోద్ కుమార్, రఫీ, రాఘవేందర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/ముధోల్ : రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈవో సాయరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.ఏ గ్రేడ్ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2203,బి గ్రేడ్ రకం వరి ధాన్యానికి రూ.2183 మదతు ధరను ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రవీణ్, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నంది పురస్కారాలు అందుకున్న తండ్రి కూతురు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రేమతో నాన్న లఘు చిత్రం దర్శకత్వం వహించి నటించిన నిర్మల్ ప్రభుత్వ అసుపత్రి వైద్యాధికారి డా.వేణుగోపాలకృష్ణ నంది పురస్కారమందుకున్నారు.ఉత్తమ చిత్రం తో పాటు ఉత్తమ దర్శకత్వం కు గాను అవార్డులు అందుకున్నారు.విభిన్న బావల్ని పలికించి,ఆంగీకం,వాచకం,నాట్యంతో పాటు అద్భుతంగా నటించిన సుహాసిని కి ఉత్తమ నటి నంది ఆవార్డు లభించింది.ఇద్దరు వైద్య విద్యకు సంబంధించిన వారై ఇద్దరు తండ్రి కూతుళ్లు కావడం విశేషం డా.వేణుగోపాలకృష్ణ నిజామాబాద్ వైద్య కళాశాలలో ఎండి బయోకెమిస్ట్రీ,సుహాసిని ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం హైదరాబాద్ కామినేని మెడికల్ కాలేజీలో చదువుతున్నారు. హైదరాబాద్ బిర్లా సైన్స్ సెంటర్లో నిన్న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తండ్రి కూతుళ్లు ఇద్దరు నంది పురస్కారాలు అందుకున్నారు.ప్రేమతో నాన్న చిత్రనికి గాను ఈ కార్యక్రమంలో సుహాసిని సంప్రదాయ భరత నాట్యన్ని ప్రదర్శించారు.ప్రముఖ నిర్మాత,మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణతో పాటు రుద్ర శ్రీనివాస్‌చ,ఇతర సినీ ప్రముఖులు నంది అవార్డులు అందిస్తూ వేణుగోపాలకృష్ణ సుహాసినిలను ప్రశంచించారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు పొడిగింపు



ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నట్లు సిపి ఎం. శ్రీనివాస్ సోమవారం తెలిపారు. నిషేధాజ్ఞలు ఈ నెల 1 నుండి మే 1 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అలాగే డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు కూడా పొడగించినట్లు వెల్లడించారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజపక్షం /సిర్పూర్ టి : సిర్పూర్ టి మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎఇఒ కవిత వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారును నమ్మి మోసపోవద్దని, పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఇఒ రాకేష్, సురేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ



ప్రజాపక్షం/దండేపల్లి : దండేపల్లి మండల నెల్కి వెంకటపూర్ గ్రామంలో ఎంపిటిసి వనపర్తి మాలిక రవి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి, చలివేంద్రాన్ని మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేం సాగర్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు అంబలి, చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎంపిటిసి దంపతులు గత కొద్ది సంవత్సరాలుగా వేసవిలో ఎంతో మంది దాహార్తిని తీర్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు గడ్డం నాగరాణిత్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు ముత్తె రాజన్న, బొడ్డు కమాలకర్, తోట మోహన్, కంది హేమలత సతీష్, మాజీ ఎంపిటిసిలు అక్కల శకుంతల, జాబు కాంతారావ్, నాయకులు చీటి సత్యంరావు, బొయిడి వెంగల్ రావ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసేవ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ప్రాంతంలోని కొత్త రోడ్ (ఆర్‌కె 6) ప్రజాసేవ ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో అధ్యక్షులుగా చిలుక మల్లేష్, ఉపాధ్యక్షులు తిప్పారపు రమేష్, అశ్వత్ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిలు నూరోద్దీన్, శ్రీహరి, తిప్పారపు ఓదెలు, సహాయ కార్యదర్శిలు చెవుల ఓదెలు, కె సతీష్, గ్యాడి బానేష్, రమేష్, ఎండి సాదిక్, బాలకృష్ణ, సలహాదారులు కొమురయ్య, దేవన్న, స్వామి, ప్రచార కార్యదర్శులు చిలుముల రాజ్ కుమార్, అశోక్, రాజేష్ నాయక్ కోశాధికారులు కుసనపల్లి సతీష్, కుమ్మరి రాజకుమార్ లను ఎన్నుకున్నారు.

## స్టేట్ లెవల్ పోటీల్లో నోబల్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** హైదరాబాద్‌లో ఈ అభ్యాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ లెవల్ పరీక్షల్లో పెద్దపల్లి పట్టణంలోని నోబల్ హైస్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు. పాఠశాలలో చదువుతున్న శ్రీరామోజు అక్షయ, కారుపాకల సమీక్ష, అడిచర్ల అస్మిత, పయవుల రశ్మితలు పరీక్షల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో విజేతలుగా నిలిచిన నోబెల్ స్కూల్ విద్యార్థులకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డులు ప్రధాన చేసినట్లు హైస్కూల్ కరెస్పాండెంట్ మోహన్ రాజా, హెచ్‌ఎం ప్రణీత, కో ఆర్డినేటర్ రాధికలు పాల్గొన్నారు.

## కరాటే విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం



**ప్రజాపక్షం/ పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి ఆదర్శ యూపీఎస్ పాఠశాలల్లో బీఎంఆర్ కరాటే మార్టల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బెల్ట్ గ్రౌండింగ్ పోటీలు నిర్వహించారు. నాలుగు జిల్లాల నుంచి 150మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 50మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు అకాడమీ డైరెక్టర్ బండారి సంతోష్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్ట్‌లతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులనుపాఠశాల కరస్పాండెంట్ చిప్ప బాస్కర్, మాజీసర్పంచ్ కాంపెల్లి రఘు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే అకాడమీ ప్రధాన కార్యదర్శి కర్రె వెంకటేష్, జాయింట్ సెక్రటరీ రాము, లక్ష్మణ్, పెద్దపల్లి,వరంగల్, హన్మకొండ, మంచిర్యాల కోచ్‌లు రణదీప్, గణేష్, వినయ్, అభిలాష్, అభిషేక్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గెలుపు బిఆర్ఎస్ దే

### రాష్ట్ర నాయకులు బాదావత్ పూర్ణ చందర్ నాయక్



**ప్రజాపక్షం/కడెం :** పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ లోకసభ నియోజకవర్గ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటుందని, ఈ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమస్యయంతో పనిచేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాదావత్ పూర్ణ చందర్ నాయక్ సూచించారు. సోమవారం ఖానాపూర్ నియోజకవర్గం కడం మండలంలో నాయకుల కలయిక భాగంలో ఆయన గులాబీ శ్రేణులు తో మాట్లాడారు ఓటమితో నిరాశ చెందకుంగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ కు మెజారిటీ వచ్చిందని,ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపొంచడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. లోకసభతోపాటు స్థానిక,మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

## లఘు చిత్ర దర్శకుడికి నంది అవార్డు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రాంలోని ద్యాగవాడకు చెందిన ధనాలకోట కృష్ణవర్మ చిన్న తనం నుండే చిత్రకళలపై అసక్తితో పాఠశాల స్థాయి నుండి చిత్రలేఖన పోటీలలో పాల్గొని ఎన్నో బహుమతులు కైవసం చేసుకున్నాడు.ఆ అనుభవం తోనే కృష్ణ వర్మ ఆర్ట్స్ అనే బ్యానర్ స్థాపించి దానిద్వారా పెయింటింగ్ రంగంలో తనాదైన శైలిలో ఎంతో ప్రతిభ కనపరిచి అందరి మన్ననలు పొందాడు. 1994లో తాను స్వయంగా స్వశక్తితో కెమెరా తీసుకొని ఫోటోగ్రఫీ రంగంలో అడుగుపెట్టి ఎన్నో అందాలను చిత్రీకరించి దాని ద్వారా ఫోటో వీడియో రంగంలో మక్కువ పెంచుకొని ఇలాగైనా ఒక లఘు చిత్రాన్ని చిత్రీకరించాలని సంకల్పంతో రామోజీ ఫిలిం సిటీలో కొందరు సినీ నటులను పరిచయం చేసుకొని వారి ద్వారా కొన్ని మెలకువలు నేర్చుకొని 2017లో స్టార్ మా ఆర్ట్స్ మూవీస్ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి రాఖి షార్ట్ ఫిలింను తీసి తొలి అరంగేట్రం చేయడం జరిగింది. ఇలా అంచలంచలుగా కెమెరామెన్ దర్శకుడిగా ఎన్నో మంచి మంచి చిత్రాలు తీసి నిర్మల్ జిల్లాకు ఒక గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనది. ఇటీవల దేశంలో టమాటాల ధరలు పెరిగిన విషయాన్ని ప్రజల ముందుకు తీసుకురావడానికి, టమాటా తగ్గేదిలే అనే పేరుతో లఘు చిత్రాన్ని నిర్మించి ఎన్నో ప్రశంసలు అందుకుని బెస్ట్ డైరెక్టగా రుద్ర స్టూడియో ఆధ్వర్యంలో రవీంద్ర భారతి బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిర్మాత అంబికా కృష్ణ చేతుల మీదుగా నంది అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కళాకారులు షార్ట్ ఫిలిం దర్శకుడు పలువురు కృష్ణ వర్మ ను అభినందించారు.

## రవీంద్ర నగర్‌లో కలెక్టర్ పర్యటన



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండలంలోని రవీంద్ర నగర్ తండాలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి రావడంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ శాంగ్వాన్ సోమవారం ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రధాన వీధుల్లో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి మిషన భగీరథ నీరు ఎందుకు రావడం లేదు సంబంధిత అధికారులని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రిడ్ ఏఈ జ్ఞానేశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రకాష్ బదులిస్తూ గ్రామం గుట్టపై భగీరథ నీరు ట్యాంకులోకి ఎక్కడం లేదని అందకే భగీరథ నీరు ఇవ్వడం కుదరడం లేదని బదులిచ్చారు దీనికి ప్రత్యామ్నాయంగా బోరు బావిని సిద్ధం చేయించి ట్యాంకు అనుసంధానిస్తే ప్రజల తాగునీటి సమస్యలు తీర్చవచ్చు అన్నారు. ఎస్‌డిఎఫ్ నిధులు లక్ష రూపాయలు మంజురు ఇచ్చినట్లు కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.

## మానస ఎక్సలెన్స్‌లో అధునాతన సైన్స్ ల్యాబ్ ప్రారంభం



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో గల మానస ఎక్సలెన్స్ స్కూల్ లో సోమవారం రోజున ప్రత్యేకంగా నిర్మించిన నూతన భవనంలో అత్యధిక అధునాతన టెక్నాలజీతో సకల సౌకర్యాలతో ప్రత్యేకంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను జగిత్యాల జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ని తప్పనిసరి కలిగి ఉండాలని అన్నారు. సైన్స్ అంటే చేయడమని విద్యార్థులు సిద్ధాంత పరంగా మౌఖికంగా నేర్చుకున్న దానికంటే ప్రయోగాత్మకంగా చేస్తూ నేర్చుకున్న జ్ఞానం శాశ్వతం అన్నారు .అలా నేర్చుకున్నప్పుడే నిజ జీవితంలో వాటిని సులువుగా చేయగలుతారన్నారు. విద్యార్థులు ప్రయోగాలు చేసినప్పుడే పరిపూర్ణ జ్ఞానం పొందగలుగుతారు. కావున విద్యార్థులు నూటికి నూరు శాతం ఈ ప్రయోగశాలను ఉపయోగించుకునేలా సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా చాలా ఖర్చుతో కూడిన ఇంతటి అధునాతన సైన్స్ ల్యాబ్ ని సమకూర్చిన సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.శ్రీనివాస్, ప్రైవేట్ పాఠశాల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, డైరెక్టర్లు హరిచరణ్ రావు, మౌనికరావు, ప్రిన్సిపాల్ రజితా రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చించోలి(బి) చెక్ పోస్ట్ తనిఖీలు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండలంలోని చించోలి(బి) గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను సోమవారం నిర్మల్ డిఎస్‌పి గంగారెడ్డి, నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాసులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు చెక్ చేసిన వాహనాల వివరాలు పట్టుబడ్డ నగదు మద్యం గురించి వివరాలు తెలుసుకున్నారు.జిల్లాలోకి మద్యం డబ్బు రవాణా కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.అయన వెంట స్థానిక ఎస్సై చంద్రమోహన్ ఉన్నారు.

## ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య



**ప్రజాపక్షం/తానూర్ :** కోలూర్ గ్రామానికి చెందిన దోయలేవార్ మొగ్లాజి(27) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్ఐ నర్సింగ్ భాను, తెలిపిన ప్రకారం ఆదివారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయి, తన చేసులోని వేపచెట్టుకు ఉరేసుకొని చనిపోయినాడు అని అతని భార్య అయిన అర్చన బాయి, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సింగ్ భాను,తెలిపారు.

## ఘనంగా ఉద్యోగికి వీడ్కోలు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వర్తిస్తున్న దొడ్డె సమ్మమ్మ సోమవారం పదవీ విరమణ పొందింది. ఈ మేరకు మున్సిపల్ కమిషన్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అయాజ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిష్టతో చేస్తున్నారని, కరోనా సమయంలో చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. మున్సిపల్ మేనేజర్ భూపాల్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ బోళ్ల సదానందం, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ కౌటాల :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గురుడుపేట ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని మండల కేంద్రంలో తహసీల్దార్ ఇందారపు పుష్పలత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతులు పండించిన పంటను దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. గ్రేడ్ ఏ రకంకు రూ. 2203 లు, కామన్ గ్రేడ్ రకంకు రూ. 2183 లు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి పంటను విక్రయించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిఇఒబి రాజేష్, మండల వ్యసాయాధికారి పాలకుర్తి రాజేష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి గన్ శ్యామ్, ఐకెపి సిసిలు శంకర్, కల్పన తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థికి ప్రీమియర్ సిఒఇలో సీటు



**ప్రజాపక్షం /బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థి ప్రథం పాండేకి ప్రతిష్టాత్మకమైన సిఒఇ లో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ జిన్ని కొరియన్ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ(సిఒఇ)లలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కోసం రెండు దశల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను సంస్థ శనివారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో సెయింట్ మెర్రీ బెల్లంపల్లి విద్యార్థి విజయ దుందుభి మోగించారు. ఏకంగా జనరల్ కేటగిరిలో సీటు సాధించి తమ సత్తాను చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రీమియర్(స్టేట్) సిఒఇ అడ్మిషన్లకై విడుదల చేసిన ఫలితాల్లో సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తీవ్రమైన పోటీని నెగ్గుకొని సీటు సాధించి తమ సత్తా చాటడం అభినందనీయమని అన్నారు.

## పట్టణ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్



**ప్రజాపక్షం/మంథని:** మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాధుల శ్రీకాంత్ ముదిరాజ్‌ను నియమిస్తూ పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శ్రీకాంత్‌ను పట్టణ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు ఆయన తెలిపారు. కాగా సోమవారం నియామకపు పత్రాలను దుద్దిళ్ల శ్రీనుబాబు చేతుల మీదుగా శ్రీకాంత్‌కు అందజేశారు.

## మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/మంథని:** కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనీఫెస్టో కమిటి చైర్మన్‌గా నూతనంగా నియమితులైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూస్ జాతీయ సెక్రటరీ పేరవేన లింగయ్య యాదవ్, నాయకులు కుదుదుల రాము, ఇందారపు అనిల్ తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన పూసల వైష్ణవి(20) అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పెగడపల్లి ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం డిగ్రీ చదువుతున్న వైష్ణవి 2వ, 3వ సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయినందున, వారి ఇంట్లో ఏదో తెలియని పురుగుల మందు తాగిందని, ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో చనిపోయిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మోడల్ స్కూల్ హాల్ టికెట్లు విడుదల

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని స్థానిక మోడల్ స్కూల్‌లో 2024–25 సంవత్సరానికి ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయడానికి హాల్ టికెట్లు విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జామ్ ఏప్రిల్ 7వ తేదినా ఉంటుందని తెలిపారు.

## ఆలయాల్లో చోరీ

ఆభరణాలు ఎత్తుకెళ్లిన దుండగులు

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో, బ్రహ్మంగారి ఆలయంలో, పెద్దమ్మ గుడి, పంచముఖ హనుమాన్ దేవాలయాలలో ఆదివారం రోజు అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు గుడి తాళాలు పగలగొట్టి వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని సీతమ్మ వారి యొక్క బంగారు పుస్తెలతాడు 2 గ్రాములు, బ్రహ్మంగారి గుడిలోని గోవిందమ్మ యొక్క బంగారు పుస్తెలతాడు 1.5 గ్రాములు ఆభరణాలు దొంగిలించారని, వర్షకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి కుడుముల రాకేష్ సోమవారం పోలీస్ స్టేషన్ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అనిల్ తెలిపారు.



## ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** తెలంగాణ ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అయనా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ క్యాతం మల్లారెడ్డి, నాయకులు ఎర్ర భూమయ్య , నూతిపెల్లి రాజం,బండారి రమేష్, ఆనంద్ గౌడ్ రాకేష్, అశోక్ శేఖర్ శంకర్‌లు ఉన్నారు.



# రైతులపై ప్రభుత్వం వివక్షచూపొద్దు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** తెలంగాణ రైతులపై ప్రభుత్వం వివక్ష చూపకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట మండల బీజేపి మండల ఉపాధ్యక్షులు దాసరిగణేష్ రెవిన్యూ అధికారిని కలిసి వినతిపత్రాన్ని అందచేశారు.సోమవారం డిప్యూటి తహసీల్దార్ 'సత్యనారయణను కలిసి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు.వంద రోజుల్లోపు రెండు లక్షల ఋణమాఫి చేస్తామని హామిఇచ్చి ఇంతవరకు చేయలేదన్నారు.రైతుభరోసా క్రింద ఎకరాకు 15వేలు ఇవ్వలేదన్నారు.ఫసల్‌బీమా అమలు అయ్యేట్లు చేయాలని ,రైతులకు సబ్సిడి విత్తనాలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు.ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందేలా చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులకు లక్ష రూపాయల పరిహారం అందించాలని తహసీల్ కార్యాలయం ద్వార ప్రభుత్వానికి నివేదిక ఎల్లారెడ్డిపేట బీజేపి మండలశాఖ తరపున వినతిని అందచేశారు.కార్యక్రమంలో మోర్చా యువనాయకులు తదీతరులు తమవెంట ఉన్నారు.



## కెసిఆర్ ఫామ్ హౌస్‌లో పొలం ఎండిందో లేదో చూపించాలి

### మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి

**ప్రజాపక్షం/వీణవంక:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామ చివరి ఆయకట్టును మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి రైతులతో కలిసి సోమవారం పరిశీలించారు. లిక్కర్ స్కామ్, ఫోన్ ట్యాపింగ్ పక్కదారి పట్టించేందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఇలాఖలో కావాలనే పొలం ఎండబెట్టి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు పుష్కలంగా అందుతుందని రైతులు చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాలేదని, పంటలు ఎండుతున్నాయంటూ గగ్గోలు పెట్టడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు ఒక గుంటలో పంట ఎండలేదన్నారు. కెసిఆర్ ఫామ్ హౌజ్‌లో పొలం ఎండిం దో లేదో ప్రజలకు చూపించాలని సవాల్ చేశారు.కేసిఆర్ జూట మాటలు ఇక తెలంగాణ ప్రజలు నమ్మరని గుర్తుపెట్టుకోవాలన్నారు.

పిసిసి మెంబ ర్ కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసారపు సుజాత లక్ష్మ ణ్, మాజీ ఉపసర్పంచ్ మేకల సమ్మిరెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, సత్యనారాయణ, మందాటి అనిల్ రెడ్డి, లింగాల సమ్మిరెడ్డి, మర్రి సమ్మయ్య, మేకల కోమల్ రెడ్డి, రెడ్డి రాజుల కోమల్, మేకల ఇంద్రారెడ్డి తదితరులున్నారు.





## నవోదయ,సైనిక ఫలితాల్లో వివేకానంద ప్రభంజనం

**ప్రజాపక్షం/గంగాధర:** నవోదయ, సైనిక పాఠశాల ప్రవేశ ఫలితాలలో గంగాధరలోని వివేకానంద హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుబి మోగించారు. సోమవారం విడుదలైన నవోదయ ప్రవేశ ఫలితాలలో ఎ.అద్వేత్ అర్హత సాధించగా శనివారం విడుదలైన సైనిక పాఠశాల ప్రవేశ ఫలితాలలో జి.ఉపేందర్, యం.అభిషేక్, యం.జశ్వంత్, జి.సాహిత్ 6వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారు. సైనిక కళాశాలకు కె.హేమంత్ అర్హత సాధించాడు. ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. అనంతరం స్వీట్లు తినిపించారు. ఒకే పాఠశాల నుంచి ఇన్ని సాధించడం గొప్ప విషయమని, ఈ సంధర్భంగా కరెస్పాండెంట్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటరు అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మల్లీశ్వరిల అధ్యక్షతన ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం నుంచి హైస్కూల్ మైదానం వరకు ర్యాలీ కొనసాగింది. ప్రతి వ్యక్తి, సంఘ సభ్యులంతా తమ ఓటు హక్కును విధిగా ఉపయోగించుకోవాలని, ఓటరు లిస్టులో సరిచూసుకోవాలని సూచించారు. తప్పు లుంటే సవరించుకోవాలన్నారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. జీవనజ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షులు రాణి, కార్యదర్శి మౌనిక, సీఎల్ ఆర్‌పిలు జ్యోతి, మంజులతో పాటు ఆర్పీలు, ఒబిలు పాల్గొన్నారు.




## ఘనంగా అడ్లూరి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మ ణ కుమార్ 58వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనం గా నిర్వహించారు. పేద ప్రజల కోసం అహర్నిషలు పనిచేస్తున్నారని, రానున్న కాలంలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం, పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, మాజీ సర్పంచులు మహేందర్ రెడ్డి, రవి నాయక్, నాయకులు అమిరిశెట్టి లక్ష్మి నారాయణ, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, చాట్ల విజయ భాస్కర్, టౌన్ అధ్యక్షుడు చాట్ల ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, తిరుపతి, కట్ల సత్తయ్య, కట్ల శ్రీనివాస్, ఎడ్ల శ్యాం సుందర్‌రెడ్డి, పెద్ద సత్యం, మల్యాల ఎల్లయ్య, నిశ్చిత్ రెడ్డి, మాడిశెట్టి లక్ష్మి నారాయణ, గర్వంద శేఖర్ గౌడ్, పుల్కం జలపతి, బుర్ర శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, ఐరెడ్డి గణేష్ రెడ్డి తదితరులున్నారు.



## పలుచోట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ మేనేజర్ వెంకటేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి మైలారపు భూమన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం గ్రేడ్ ఏ రకము రూ.లు 2203/, సాధారణ రక ం ధాన్యం రూ.లు 2183రూ.లుగా ప్రభుత్వ ధర ఉందన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు.



### పెగడపల్లిలో

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెగడపల్లి సంఘ పరిధిలోని మద్దులపల్లి, ఆరెవెల్లి, దోమలకుంట, సుద్దపల్లి, లింగాపూర్, శాలపల్లి, కొండయ్య పల్లి, వెంగలాయిపేట గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అసిస్టెంట్ రిజిస్ట్రార్, మానిటరింగ్ ఆఫీసర్ శివనాగేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ గోపాల్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వార్తకు ఫోటో ఉంది



### వీణవంకలో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రబీ సీజన్‌లో వరి కోతలు ప్రారంభం కాగా ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు సెంటర్ ఇంచార్జి శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. క్వింటాలకు ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, బి గ్రేడ్‌కు 2183 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రవి, ఏఈవో స్రవంతి, సిసిలు శ్రీకాంత్, తిరుపతి, కమిటీ సభ్యులు దాసరపు సరోజన, పిట్టల రోజారాణి, పులాల రాధ, రజిత, హమాలీ కార్మికులు మర్రి రవీందర్ రెడ్డి, రాజుల కొమురయ్య, నాకీర్తి ఓదెలు, కీర్తి శివ, రెడ్డి రాజుల రమేష్, గెల్లు నాగరాజు, కంప రాజు తదితరులున్నారు.

వార్తకు ఫోటో ఉంది



### సీతంపేటలో

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ సిఈఓ ఆదిత్య ప్రారంభించారు. వరి ధాన్యాన్ని తేమ, చెత్త, తాలు లేకుండా శుభ్రపరిచి మార్కెట్ యార్డుకు తీసుకుని రావాలని, మద్దతు ధర పొందాలని కోరారు.



### మల్లాపూర్‌లో

మండలంలోని 14 గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఏపిఎం దేవరాజు సోమవారం ప్రారంభించారు. రైతులు సకాలంలో ధాన్యాన్ని మార్కెట్ యార్డులకు తరలించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధరను పొందాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఐకెపి, సిసిలు, వివోఏలు రైతులు పాల్గొన్నారు.



### జమ్మికుంటలో

జమ్మికుంట పాత మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రబీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వరి ధాన్యాన్ని తేమ, చెత్త, తాలు, లేకుండా మార్కెట్ యార్డుకు తీసుకుని మద్దతు ధర పొందాలని మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి నాయక్ కోరారు. సిబ్బంది, రైతులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

